# పత్రికా ప్రకటన PRESS RELEASE

సమాచార విభాగము, కేంద్రీయ కార్యాలయము

**భారతీయ రిజర్వ్ బ్యాంక్**

ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబయి-400001

వెబ్ సైట్ : www.rbi.org.in

ఫోన్: 91 22 2266 0502

ఇ-మైల్ : helpdoc@rbi.org.in

ఫ్యాక్స్: 91 22 2266 0358

---

సెప్టెంబర్ 9, 2015

**భారతీయ రిజర్వ్ బ్యాంక్ చే, ది వైష్ కో-ఆప రేటివ్ కమర్షియల్ బ్యాంక్ లి., న్యూ ఢిల్లీ, కు నిర్దేశాల జారీ**

భారతీయ రిజర్వ్ బ్యాంక్, ప్రజలకు నష్టం వాటిల్లకుండా వారించేదుకు, ది వైష్ కో-ఆపరేటివ్ కమర్షియల్ బ్యాంక్ లి., న్యూ ఢిల్లీ, కి కొన్ని నిర్దేశాలని జారీ చేయడం అవసరమని నిర్ణయించింది. తదనుసారంగా, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949, సెక్షన్ 35(A), సబ్ సెక్షన్ (1) (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) ద్వారా తమకు సంక్రమించిన అధికారాలతో, మరియు సెక్షన్ 56, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949, క్రింద భారతీయ రిజర్వ్ బ్యాంక్, ది వైష్ కో-ఆపరేటివ్ కమర్షియల్ బ్యాంక్ లి., న్యూ ఢిల్లీ ని, సెప్టెంబర్ 8, 2015 పని ముగింపువేళ నుంచి భారతీయ రిజర్వ్ బ్యాంక్ లిఖితపూర్వక అనుమతి లేనిదే, ఈ క్రింద సూచించిన మేరకు తప్ప - అప్పులు, ఋణాలు జారీ చేయరాదు మరియు నవీకరించరాదు; క్రొత్త పెట్టుబడులు పెట్టరాదు; అప్పులు తీసుకొనుట, క్రొత్త డిపోజిట్లు అంగీకరించుటతో సహా, ఎటువంటి ఋణభారము స్వీకరించరాదు; వారి విధులు, బాధ్యతలు నెరవేర్చుటలో గాని ఇంకే

విధంగాగాని,  నగదు చెల్లించుట, చెల్లింపుకై అంగీకరించుట చేయరాదు; ఎటువంటి, రాజీ, సర్దుబాటు ఒప్పందములు చేసుకొనరాదు; వారి ఆస్తులను, సంపత్తులను అమ్మరాదు, బదిలీ చేయరాదు-  అని అదేశించింది.

i. ప్రతి సేవింగ్స్ బ్యాంక్ , కరెంట్ అకౌంట్, డిపోజిట్ ఖాతా, వేరే ఏదేని పేరుతో పిలువబడే ఏ ఖాతాలోని మొత్తం నగదు నిల్వనుండి, ₹ 1000/-  (అక్షరాలా వెయ్యి రూపాయిలు) వరకు మాత్రమే తీసుకోవడానికి బ్యాంక్ సమ్మతించాలి. అయితే, సదరు ఖాతాదారు బ్యాంకుకు రుణగ్రహీతగా, హామీదారుగా, లేక ఇంకేవిధంగా కానీ ఋణపడి ఉంటే, ఈ మొత్తం, ముందుగా ఈ రుణాల చెల్లింపుకై జమకట్టుకోవాలి. ప్రస్తుతంఉన్న టెర్మ్ డిపాజిట్లు, గడువు పూర్తి అయిన తర్వాత అదే పేరుతో, అదే హోదాతో నవీకరించవచ్చు.

iii. ఆదేశాల్లో అనుమతించిన మేరకు ఖర్చు చేయవచ్చు.

రిజర్వ్ బ్యాంక్ యొక్క స్పష్టమైన లిఖితపూర్వక అనుమతి లేనిదే, ఏ ఇతర ఋణ భారము స్వీకరించరాదు, చెల్లు చేయరాదు.

బ్యాంకుకు  జారీచేసిన సవిస్తరమైన ఆదేశాల ప్రతి, ఆసక్తిగల ప్రజల సమాచారంకోసం, వైష్ కో-ఆపరేటివ్ కమర్షియల్ బ్యాంక్ లి., వారి ఆవరణలో ప్రదర్శింపబడింది. పరిస్థితుల్ని పరిశీలించి, రిజర్వ్ బ్యాంక్, ఈ నిర్దేశాల్లో సవరణలు చేయవచ్చు. ఈ పై నిర్దేశాలు జారీ చేయబడిన కారణంగా, బ్యాంక్ లైసెన్స్  రద్దుచేసినట్లు ఎంతమాత్రం  భావించరాదు. వారి ఆర్థిక పరిస్థితి మెరుగయ్యేవరకు, బ్యాంక్ కొన్ని నిబంధనలతో తమ కార్య కలాపాల్ని కొనసాగిస్తుంది.

ఈ నిర్దేశాలు, తిరిగి ప్రకటించేవరకు అమలులో ఉంటాయి.

అజిత్ ప్రసాద్

పత్రికా ప్రకటన; 2015-2016/626

అసిస్టెంట్ జనరల్ మేనేజర్